


Certified Mutual Fund Distributor & Financial Consultant

RAMESH MAGULURI

Cell: +91 90193 19694

Services:
- Mutual Funds (SIP/SWP/Lumpsum/Combo Plans/STP/Goal Based Investments)
- Mini PMS
- All Kind of Insurances
- Financial Planning
- Review of Portfolio in Regular intervals
- Handholding until u reach ur financial goals
- Free Consultation



RK అగ్ని న్యూస్

The Power Of Truth

9441533080 - 8309890844

నవంబర్ : 08 శుక్రవారం సంపుటి : 28 సంచిక : 265


# ఆక్రమణ లపై బుల్ డోజర్ అటాక్!





- హర్షం వ్యక్తం చేస్తున్న జనం
- కాల్వ దాటకపోయిన కూల్చేయడం పై విమర్శలు

(అగ్ని ప్రతినిధి, మార్కాపురం)

దశాబ్దాల కాలం నాటి పుర ప్రజల కోరిక మొత్తం మీద నెరవేరినట్లయింది.ఇరుకు వీధులతో విసిగిపోయిన మార్కాపురం జనానికి గురువారం ఓ వింత దృశ్యం కనిపించినట్లయింది. ఎస్ వి కే పి కళాశాల వద్ద నుండి ఆర్టీసీ బస్టాండు వరకు,కంభం బస్టాండ్ నుండి శ్రీనివాస థియేటర్ వరకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఆక్రమణలపై అధికారులు ఉక్కు పాదం మోపారు. ఇప్పటివరకు అక్కడెక్కడో బుల్డోజర్ బాబాలు కనిపించారు. ఇక మార్కాపురంలో అదే తంతు కనిపించింది. గురువారం తెల్లవారుజాము నుంచే పోలీసుల సమక్షంలో మునిసిపల్ అధికారులు రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఆక్రమణలను తొలగించారు. చిన్న చిన్న బంకుల నుండి పెద్ద పెద్ద భవంతుల వరకు తొలగించేశారు. ఆక్రమణల తొలగింపు చర్యలను చూసేందుకు ప్రజలు ఆ వీధుల్లో సంచరిస్తుండడం గమనించొచ్చు.


### సంతోషం వ్యక్తం చేసిన జనం..,

మార్కాపురం పట్టణంలో ఆక్రమణల తొలగింపు విషయంలో ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తంచేస్తున్నారు.కంభం రోడ్డు, కాలేజీ రోడ్డులో విపరీతంగా ఉండే ట్రాఫిక్, జనాలను ఇన్నాళ్లు బాధించింది. ఇప్పుడు అధికారుల సాహసోపేతమైన చర్యలతో రోడ్లు విశాలంగా కనిపిస్తున్నాయి. అయితే మళ్లీ కాలువలు ఆక్రమించి బంకులు వేయడము, షెడ్లు వేయడం వంటి చర్యలకు అవకాశం లేకుండా చూడాలని జనం కోరుకుంటున్నారు.

### కొన్నిచోట్ల చట్ట విరుద్ధంగా ప్రవర్తించారనే విమర్శలు..,

పోలీస్ అధికారులు, మున్సిపల్ అధికారులు ఆక్రమణల తొలగింపు విషయంలో చేపట్టిన సంయుక్త 2లో

# అర్హులైన వారందరికీ మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు



- గ్రీవెన్స్ అర్జీదారులు సంతృప్తి పడేలా అధికారులు సమాధానం ఇవ్వాలి
- భూమి వివాదాలపై ప్రత్యేక దృష్టి
- మీడియా సమావేశంలో జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ

2లో

# రైతు బజార్ లను త్వరలో అందుబాటులో తీసుకువస్తాం - ఎరిక్షన్ బాబు



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (నవంబర్ 07): అలంకార ప్రాయంగా, అసంపూర్తిగా ఉన్న వ్యవసాయ మార్కెట్, రైతుబజార్ లను త్వరలోనే రైతులకు, ప్రజలకు అందుబాటులో తీసుకువస్తామని తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ ఎరిక్షన్ బాబు తెలిపారు. గురువారం పట్టణంలోని పుల్లలచెరువు రోడ్డులో గల వ్యవసాయ మార్కెట్ యార్డ్ భవన సముదాయాన్ని రైతు బజార్, కమిటీ కార్యాలయంను యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పరిశీలించారు. అనంతరం వినుకొండ రోడ్డులో గల మార్కెట్ యార్డ్ ను పరిశీలించారు. నియోజక వర్గంలో మార్కెట్ యార్డ్ అందుబాటులో ఉన్నా నియోజకవర్గ రైతులు సిటీ లకు తమ పంటలను తక్కువ రేటుకు అమ్ముకుని నష్టపోతున్నారని, సాధ్యమైనంత త్వరలో అందుబాటులో ఉన్న మార్కెట్ యార్డ్, కార్యాలయం పనులను పూర్తి చేసి రైతులకు అందుబాటులో తీసుకు రావడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. రైతు బజార్, మార్కెట్ యార్డు రైతులకు, ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తే రైతులు 2లో

## ఆక్రమణ లపై బుల్ డోజర్ అటాక్!

మొదటి పేజి తరువాయి

ఆపరేషన్ విజయవంతంగా సాగినప్పటికీ, కొన్నిచోట్ల చట్ట విరుద్ధంగా ప్రవర్తించారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా కాలేజీ రోడ్డులో కొన్నిచోట్ల మునిసిపల్ అధికారులు ఇచ్చిన మార్కింగ్ దాటి మరి భవనాలు కూల్చారనే విమర్శలు వినిపించాయి. అలాగే కాలువకు అవతల భవనం ఉన్నప్పటికీ కాలువ మీద కారులు బైకులు దాటడానికి వేసుకున్న చిన్నపాటి చప్టా వంటి కట్టడాలు కూడా నిర్దాక్షిణ్యంగా కూల్చి వేయడం పట్ల విమర్శలు వెల్లువెత్తాయి. ఇలాంటి భవనాలు చాలానే ఉన్నప్పటికీ అన్నింటిలో ఇలాంటి తొలగింపులు చేపట్టలేదని విమర్శిస్తున్న ప్రజలకు, అధికారులు సమాధానం చెప్పలేని పరిస్థితి. మొత్తం మీద ఆక్రమణల తొలగింపును ప్రజలు స్వాగతించారు.

### పోలీసుల భారీ బందోబస్తు..,

మార్కాపురం పట్టణంలో గురువారం తెల్లవారుజామున నుంచే ఆక్రమణల తొలగింపు కార్యక్రమం ప్రారంభమైంది. సబ్ కలెక్టర్ వెంకట్ త్రివినాగ్ ఆదేశాలతో డీఎస్పీ నాగరాజు, సిఐ సుబ్బారావు, మున్సిపల్ కమిషనర్ నారాయణరావు తో పాటు సబ్ డివిజన్లోని పలువురు సిఐలు, ఎస్సైలు, పోలీసులు, ఆక్రమణల తొలగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. స్పెషల్ పోలీసులతో మార్కాపురం పట్టణ ఎస్సై సైదుబాబు, రాజమోహన్ రెడ్డిలు ఆక్రమణలను తొలగించే పని పర్యవేక్షించారు.

## రైతు బజార్ లను త్వరలో అందుబాటులో తీసుకువస్తాం - ఎరిక్షన్ బాబు

మొదటి పేజి తరువాయి

లాభపడతారని, ప్రజలకు నాణ్యమైన కూరగాయలు అందుబాటులో ఉంటాయాని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, టీడీపీ కూటమి నాయకులు పాల్గొన్నారు.







## అర్హులైన వారందరికీ మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు

మొదటి పేజి తరువాయి

(అగ్ని ప్రతినిధి, మార్కాపురం)రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఉచిత గ్యాస్ సిలిండర్లు ప్రతి నాలుగు నెలలకు ఒకటి చొప్పున ఏడాదిలో మూడుసార్లు అందచేస్తామని జిల్లా జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ స్పష్టం చేశారు గురువారం సాయంత్రం మార్కాపురం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆయన సబ్ కలెక్టర్ త్రివినాగ్ తో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు. అర్హులైన ప్రతి ఒక్కరికి గ్యాస్ సిలిండర్లు అంద చేస్తామన్నారు. గ్యాస్ కనెక్షన్ యాక్టివిటీలో ఉండడం దానిని ఆధార్ కార్డుకు అనుసంధానం చేయడం రైస్ కార్డు బ్యాంక్ అకౌంటు లింక్ అయి ఉండడం ప్రధానమైన అర్హతలు అన్నారు. జిల్లాలో ఉచిత గ్యాస్ అర్హత కలిగిన వారు 4,80,000 మంది ఉన్నారని తెలిపారు ఇప్పటికే లక్షల 5, 925 మంది ఉచిత గ్యాస్ లు బుక్ చేసుకున్నారని జెసి వివరించారు బుక్ చేసుకుని 24 గంటల్లో గ్యాస్ డెలివరీ అవుతుందని డెలివరీ పైకి డబ్బులు కట్టి న తరువాత 24 గంటల్లో నగదు అకౌంట్లో జమ అవుతుందన్నారు.

### గ్రీవెన్స్ అర్జీదారుడు సంతృప్తి పడేలా సమాధానం ఇవ్వాలి..

జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ మాట్లాడుతూ గ్రీవెన్స్ లో అర్జీదారులు ఇచ్చే అర్జీలను స్వీకరించడమే కాకుండా అవి ఎప్పటికీ పూర్తి అవుతాయిఅనే విషయంపై స్పష్టమైన సమాచారం ఇవ్వాలని ఆదేశించారు. అంతేకాకుండా అర్జీ దారునితో మాట్లాడి ఆ సమస్య పరిష్కారం ఎప్పుడూ, ఎలాఅవుతుంది? వివరించాలన్నారు. అలా కాని పక్షంలో దానికి కల ఇబ్బందులను కూడా తెలియజేయాలన్నారు. క్షేత్రస్థాయిలో అర్జీదారుడి ఫిర్యాదు పై అధ్యయనం చేసేందుకు కమిటీని కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు. కలెక్టరేట్లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ నేతృత్వంలో పదిమందితో ఆడిట్ కమిటీ కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు. భూ సేకరణ, అటవీ భూముల గుర్తింపు, భూముల సర్వే తదితర అంశాలపై కూడా కమిటీ పని చేస్తుందన్నారు. ఈ మేరకు మార్కాపురంలో గురువారం తహసిల్దారులు, ముఖ్యమైన అధికారులతో సమీక్ష నిర్వహించామని వివరించారు. సివిల్ సప్లై సంబంధిత విషయాలపై కూడా ఈ సమావేశంలో చర్చించినట్లు జాయింట్ కలెక్టర్ తెలిపారు. అలాగే భూ వివాదాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు వివరించారు. జిల్లా స్థాయిలో కీలకమైన భూవివాదాలపై ప్రత్యక్షంగా తానే పర్యవేక్షణ చేస్తానని జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ హామీ ఇచ్చారు. మీడియా సమావేశంలో సబ్ కలెక్టర్ వెంకట త్రివినాగ్ పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం పవన్, హోం మంత్రి అనిత భేటీ



(అగ్ని ప్రతినిధి, అమరావతి)ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, హోంమంత్రి అనిత భేటీ అయ్యారు. ఫేక్ పోస్టులపై ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై చర్చించారు. గత కొన్ని రోజులుగా రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలు, హోం శాఖ తీసుకుంటున్న చర్యలను పవన్ కల్యాణ్‌కు,అనిత వివరించారు. చిన్నారులు, మహిళలపై జరుగుతున్న నేరాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఆడబిడ్డలకు అన్యాయం చేసిన వారిని చట్టప్రకారం కఠినంగా శిక్షించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు అనిత తెలిపారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## విద్యుత్ సబ్ స్టేషన్ లకు శంకుస్థాపన



### - వర్చువల్ గా ప్రారంభించిన ఎమ్మెల్యే, కలెక్టర్

అగ్ని న్యూస్,కొనకనమిట్ల (నవంబర్ 07): మండలం లోని చినారికట్ల విద్యుత్ సబ్ స్టేషన్ తో 5 మండలాల లోని ప్రజలు, వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్తు అందించగలుగుతామని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పేర్కొన్నారు. గురువారం సి యం నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలోని 13 సబ్ స్టేషన్లను వర్చువల్ గా బటన్ నొక్కి ప్రారంభించి, 5 సబ్ స్టేషన్ లకు శంకుస్థాపన చేశారు. ఇందులో మార్కాపురం నియోజక వర్గంలోని కొనకనమిట్ల మండలంలోని చినారికట్ల 132 కే వి సబ్ స్టేషన్ ను వర్చువల్ గా శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి చినారికట్ల గ్రామంలో వర్చువల్ గా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అన్సారియా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కందుల మాట్లాడుతూ 132 కే వి సామర్థ్యం గల ఈ విద్యుత్ సబ్ స్టేషన్ తో కొనకనమెట్ల, పొదిలి , మర్రిపూడి, కనిగిరి, హెచ్ యం పాడు మండలాల లోని 3.25 లక్షల మంది వినియోగదారులకు లబ్ధి పొందుతారని 33 కోట్ల రూపాయలతో ఈ ప్రాజెక్టును చేపట్టామని ఈ ప్రాజెక్టుతో రైతులకు, గృహ వినియోగ దారులకు ముఖ్యంగా మేలు చేకూరుతుందని ఎటువంటి ట్రిప్స్ లేకుండా విద్యుత్ సరఫరా చేస్తామని తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు, రాష్ట్ర మంత్రి లోకేష్ బాబు కు నియోజకవర్గ ప్రజల తరుపున ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యుత్ సంచాలకులు, విద్యుత్ అధికారులు,కొనకనమిట్ల మండలం తెలుగుదేశం నాయకులు,పొదిలి మండలం తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

## మాజీ సైనికుడు జవ్వాజి మృతి



అగ్ని న్యూస్,మార్కాపురం (నవంబర్ 07): మండలం లోని దరిమడుగు గ్రామానికి చెందిన మాజీ సైనిక ఉద్యోగి జవ్వాజి వెంకటేశ్వర్ రెడ్డి గురువారం సాయంత్రం 6 :40 నిమిషాలకి తుది శ్వాస విడిచారు. ఈయన దేశ రక్షణ కోసం 24సంవత్సరాలు సేవ చేశారు. మార్కాపురం జై జవాన్ ఎక్స్ ఆర్మీ అసోసియేషన్ కి సభ్యునిగా ఉంటూ తన వంతు కృషి చేశారు. జై జవాన్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శీలం హరి నారాయణ రెడ్డి, సెక్రటరీ సాయి, వైస్ ప్రెసిడెంట్ రామకృష్ణ ఆయన మృతి తీరని లోటు అని ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## చెక్ బౌన్స్ కేసులో నిందితుడికి ఆరు నెలలు జైలు శిక్ష



### - 35 లక్షలు జరిమానా

అగ్ని న్యూస్,పొదిలి(నవంబర్ 07) : బాధితుడికి చెల్లని చెక్కు ఇచ్చిన కేసులో పొదిలి జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో భారీ జరిమానా, ఆరు నెలల జైలు శిక్ష విధించిన సంఘటన చోటు చేసుకుంది. బాధితుడు తరపు న్యాయవాది తాటికొండ రామ్మోహన్ రావు ఇచ్చిన సమాచారం మేరకు పొదిలి గ్రామానికి చెందిన ఏదుబాటి వెంకట లక్ష్మీ నారాయణ, అదే గ్రామానికి చెందిన మందలపు శ్రీనివాస్ రెడ్డి దగ్గర 2017, 2018 సంవత్సరాలలో రెండు దఫాలుగా 43 లక్షల 27 వేల రూపాయలు అప్పుగా పుచ్చుకొని రెండు ప్రామిసరీ నోట్లు రాయించి ఇచ్చినట్లు తెలిపారు. సదరు బాకీలోకి చెల్లుగా 65 లక్షల రూపాయలకు 2019 సంవత్సరంలో చెక్కును ఇచ్చినట్లు తెలిపారు. సదరు చెక్కు బ్యాంకులో చెల్లని కారణాన మందలపు శ్రీనివాస్ రెడ్డి, ఏదుపాటి వెంకట లక్ష్మీ నారాయణపై 2020 సంవత్సరంలో చెక్ బౌన్స్ కేసును పొదిలి జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ వారి కోర్టులో దాఖలు చేసినాడు. పొదిలి మెజిస్ట్రేట్ వి. శ్రీప్రత్యూష ఈ కేసు ను విచారించి ముద్దాయికి ఆరు నెలల జైలు శిక్ష మరియు 35 లక్షల జరిమానా విధిస్తూ గురువారం న్యాయమూర్తి ఆదేశాలు ఇచ్చినట్లు న్యాయవాది రామ్మోహన్ రావు వివరించారు.



## రాష్ట్ర వీఆర్ఏల సంఘం ప్రధాన కార్యదర్శిగా ఓర్సు

అగ్ని న్యూస్,విజయవాడ (నవంబర్ 07): విజయవాడ లోని ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేయబడిన వీఆర్ఏల రాష్ట్ర నూతన కమిటీ సమావేశము అన్ని జిల్లా నాయకులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో సిఐటియు అనుబంధంగా ఉన్న గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘంలో భాగంగా రాష్ట్ర కమిటీని సవరణ చేయడం జరిగింది. కమిటీలో భాగంగా రాష్ట్రంలోఉన్నటువంటి అన్ని జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఉన్నటువంటి ఉమామహేశ్వర రావు ని తొలగించి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా జిల్లా గిద్దలూరు ప్రాంతానికి చెందిన ఓర్సు ఆంజనేయులు ను రాష్ట్ర సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఓర్సు ఆంజనేయులు మాట్లాడుతూ గతంలో జిల్లా గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం అధ్యక్షులుగా పనిచేసి ఇప్పుడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు ఆంధ్రప్రదేశ్ లో ఉన్న వీఆర్ఏ మిత్రులందరికీ పేరు పేరునా మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నా అని ఓర్సు అన్నారు. అదేవిధంగా నాకు ఈ అవకాశం ఇచ్చిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా నమస్కారాలు తెలియజేసుకుంటూ నాకు ఇంత పెద్ద బాధ్యతను నా మీద పెట్టినందుకు సొంత ప్రయోజనాలకు కాకుండా ఆంధ్రప్రదేశ్ లో ఉన్నటువంటి వీఆర్ఏల శ్రేయస్సుకోసం పనిచేస్తానని ప్రతి విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వీఆర్ఏలకు న్యాయం జరిగే విధంగా చేస్తానని విలేకరుల సమావేశంలో తెలియజేశారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## పొగాకు పంటకు ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలి



### - ఏ.డీ.ఏ బాలాజీ నాయక్

అగ్ని న్యూస్,మార్కాపురం (నవంబర్ 07):పొగాకు పంటకు ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలని ఏ.డీ.ఏ బాలాజీ నాయక్ రైతులకు సూచించారు. గురువారం మండలంలోని గజ్జలకొండ, రామచంద్రాపురం, కోలభీమునిపాడు, జమ్మనపల్లి గ్రామాల యందు మార్కాపురం ఏ.డీ.ఏ బాలాజీ నాయక్ అధ్యక్షతన గ్రామసభలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రైతులు పొగాకు పంటకు బదులు ప్రత్యామ్నాయ పంటలు అయిన శనగ, మినుము, కంది, పెసర, అలసంద, సజ్జ, కొర్ర పంటలను సాగు చేసుకోవాలని, వాటి ద్వారా తక్కువ పెట్టుబడితో అధిక లాభం పొందవచ్చునని రైతులకు తెలియజేసారు. పొగాకు మార్కెట్ ధరలు స్థిరంగా లేకపోవడం, సాగు ఖర్చులు, అధిక కూలీల ధరలు, కౌలు ధరల వలన రైతులు నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. అందువలన పొగాకు సాగు విస్తీర్ణం తగ్గించాలని ఆయన రైతులకు సూచనలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో మార్కాపురం మండల ఏ.ఓ దేవిరెడ్డి శ్రీనివాసులు, డీ.ఆర్.సి ఏ.ఓ శైలజ, గజ్జలకొండ, రామచంద్రాపురం,కోలభీమునిపాడు, జమ్మనపల్లి రైతుసేవాకేంద్రం సిబ్బంది నవీన్ కుమార్, ఖైరూన్, సంధ్య, రైతులు పాల్గొన్నారు.



## నేడు పలు కార్యక్రమాలలో పాల్గొననున్న ఎమ్మెల్యే తాటిపర్తి

అగ్ని న్యూస్,యర్రగొండపాలెం(నవంబర్ 07): యర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ శుక్రవారం పలు కార్యక్రమాలలో పాల్గొన నున్నారు. ఉదయం 10 గంటలకు యర్రగొండపాలెం లోని తన క్యాంప్ కార్యాలయంలో అందరికి అందుబాటులో ఉంటారు.మధ్యాహ్నం 12 గంటలకు యర్రగొండపాలెం లోని మంజునాథ కళ్యాణమండపంలో దోగిపర్తి వారి నిశ్చితార్ధం కార్యక్రమం,మధ్యాహ్నం 1 గంటకు యర్రగొండపాలెం లో మాజీ ఏ ఏం సి డైరెక్టర్ గోళ్ల క్రిష్ణారావు తండ్రి వర్ధంతి కార్యక్రమంలో, అనంతరం మధ్యాహ్నం 2 గంటలకు మార్కాపురంలో నూనె వారి వివాహ మహోత్సవంలో పాల్గొననున్నారు.

## సమాజంలో జీవితకాల అభ్యాసం పై అవగాహన సదస్సు




అగ్ని న్యూస్,తర్లుపాడు (నవంబర్ 07): మండల కేంద్రం తర్లుపాడు వెలుగు క్రాంతి కార్యాలయం లో ఏ పి ఎమ్ పి రమేష్ బాబు ఆధ్వర్యంలో మండల లెవెల్ ట్రైనింగ్ ఆన్ ఉల్లాస్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అడల్ట్ ఎడ్యుకేషన్ సూపర్ వైజర్ రవీంద్రా రెడ్డి మాట్లాడుతూ అందరికీ విద్య గతంలో వయోజన విద్య అని పిలుస్తారని జాతీయ స్థాయికి అనుగుణంగా అన్ని అంశాలను కవర్ చేయడానికి 2022-2027 కాలానికి ఉల్లాస్ సమాజంలో అందరికీ జీవితకాల అభ్యాసం పై అవగాహన అనే కొత్త కేంద్ర ప్రాయోజిత పథకానికి భారత ప్రభుత్వం ఆమోదం తెలిపింది. విద్యా విధానం మరియు వనరుల ప్రాప్యతను పెంచడానికి, వయోజన విద్య యొక్క మొత్తం స్వరసప్తకాన్ని కవర్‌చేసే ఆన్‌లైన్ మాడ్యూల్స్ ప్రవేశపెట్టబడతాయి అని అన్నారు.అనంతరం ఏఓ బుర్రి చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రాథమిక అక్షరాస్యత, సంఖ్యా శాస్త్రం మాత్రమే కాకుండా 21 వ శతాబ్దపు పౌరునికి అవసరమైన క్రిటికల్ లైఫ్ స్కిల్స్ అయిన ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ అక్షరాస్యత, వాణిజ్య నైపుణ్యాలు, ఆరోగ్య సంరక్షణ అవగాహన వంటి ఇతర భాగాలను కూడా అందించడం ఈ పథకం యొక్క లక్ష్యాలు, పిల్లల సంరక్షణ, విద్య, కుటుంబ సంక్షేమం వృత్తి నైపుణ్యాల అభివృద్ధి స్థానిక ఉపాధిని పొందే లక్ష్యంతో ప్రాథమిక విద్య సన్నాహక, మధ్య, మాధ్యమిక దశ సమానత్వం తో సహా నిరంతర విద్య కళలు, శాస్త్రాలు, సాంకేతికత, సంస్కృతి , క్రీడలు వినోదాలలో సంపూర్ణ వయోజన విద్యా కోర్సులను నిమగ్నం చేయడం, అలాగే స్థానిక అభ్యాసకులకు ఆసక్తి కలిగించే లేదా ఉపయోగించే ఇతర అంశాలు, క్లిష్టమైన జీవిత నైపుణ్యాలపై మరింత అధునాతన మెటీరియల్ వంటివి తెలుపటం జరుగుతుందని అన్నారు. ఎం ఈ ఓ 2 అచ్యుత సుబ్బారావు మాట్లాడుతూ ఆన్‌లైన్ మోడ్ ద్వారా స్వచ్ఛంద సేవ ద్వారా ఈ పథకం అమలు చేయబడుతుంది అని వాలంటీర్ల శిక్షణలు, దిశలు,వర్క్‌షాప్‌లు ముఖాముఖి మోడ్ ద్వారా నిర్వహించబడతాయి.సులభంగా యాక్సెస్ చేయగల డిజిటల్ మోడ్‌లు, అనగా టీవీ, రేడియో, సెల్ ఫోన్ ఆధారిత ఉచితఓపెన్ సోర్స్ యాప్‌లు,పోర్టల్‌లు మొదలైన వాటి ద్వారా రిజిస్టర్డ్ వాలంటీర్‌లకు సులభంగా యాక్సెస్ కోసం అన్ని మెటీరియల్ మరియు వనరులు డిజిటల్‌గా అందించబడతాయని, వాటిపై అవగాహన కల్పించటం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమం లో ఎల్ సి నాగభూషణం, సిసి వలి, శ్రీదేవి, మహిళలు పాల్గొన్నారు

## డ్వామా పీడీ ని కలిసిన బీజేపీ నాయకులు



అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(నవంబర్7): జిల్లా డ్వామా పీడీ జోసఫ్ కుమార్ ను యర్రగొండపాలెం భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు మాదాల సూర్య నారాయణ గురువారం మర్యాద పూర్వకంగా కలిసి మండల అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించటం జరిగింది.ఈ కార్యక్రమం లో మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు నక్క వెంకటేశ్వర్లు, మహిళా మోర్చా అధ్యక్షులు, సిహెచ్ రమణ, యువ మోర్చా పి.శివంజనేయులు లు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# బీజేపీ సభ్యత్వ నమోదు సమావేశం



అగ్ని న్యూస్,ఒంగోలు (నవంబర్ 07): భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు క్రియా శీలక సమావేశం గురువారం ఒంగోలు విష్ణు ప్రియ కళ్యాణ మండపం లో జిల్లా అధ్యక్షులు పి వి శివా రెడ్డి ఆధ్వర్యం లో నిర్వహించారు. జిల్లా సభ్యత్వ నమోదు ఇంఛార్జి ,రాష్ట్ర బీజేపీ మైనార్టీ అధ్యక్షులు షేక్ బాజీ ముఖ్య అతిథిగా,జిల్లా ఇన్చార్జి రవి శంకర్ యాదవ్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సభ్యత్వ నమోదు ఇంఛార్జి షేక్ బాజీ మాట్లాడుతూ సభ్యత్వ నమోదు ఈ నెల 15 తేది ముగియనుందని కావున ప్రతి మండల అధ్యక్షులు తప్పని సరిగా క్రియా శీలక సభ్యత్వం పొందడానికి 25 మంది చేత 50 సభ్యత్వాలు చేయించాలని తెలిపారు. త్వరలో జరగనున్న మండల అధ్యక్షుల నియామకంకు ఎన్నికల రిటర్నింగ్ అధికారులను ప్రకటించారు. ఈ సమావేశం లో జిల్లా ఉపాధ్యక్షులు భవ నాసి వెంకట రామాంజనేయులు, గిద్దలూరు పట్టణ అధ్యక్షులు అపి సెట్టి ఉదయ్ శంకర్,జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ జె వి నారాయణ, రాష్ట్ర కిసాన్ కార్య వర్గ సభ్యులు పిడత ల రమేష్ రెడ్డి,సీనియర్ నాయకులు రా చర్ల కాసులు, ఒ బి సి ప్రధాన కార్యదర్శి బాదుల్ల,సీనియర్ నాయకులు కామలాపాటి చంద్ర మోహన్,యువ నాయకులు కె కృష్ణ పాల్గొనడం జరిగింది.

# విజయ వంతంగా ముగిసిన పీ యం విశ్వకర్మ ప్రోగ్రామ్



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం(నవంబర్ 07): చేతి వృత్తులకు సంబంధించిన వృత్తిదారులు తమ జీవనోపాది మెరుగుపరుచు కొనుటకు, చేయూత నివ్వటానికి పీ యం మోడీ తలపెట్టినదేపీ యం విశ్వకర్మ యోజన కార్యక్రమం. నైపుణ్యంతో దేశం యొక్క నవ నిర్మాణ కల్పన కోసం నిర్వహిస్తున్న ఈ శిక్షణా కార్యక్రమాన్ని గురువారం యర్రగొండపాలెం పట్టణంలో, వినుకొండ రోడ్డు నందు గల రెయిన్ బో స్కూల్ నందు చిరంజీవి తన టీం, సాగర్, జయారావు, ప్రీతి ఆధ్వర్యం లో విజయ వంతముగా చెప్పుల తయారి, ధోబీ ,బుట్టల తయారి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు శిక్షణ అనంతరం స్టైఫండ్ రోజుకు 500 రూపాయల చొప్పున ఏర్పాటు చేయడంతో పాటు తదనంతరం ట్రైనింగ్ సర్టిఫికెట్ ఇచ్చి బ్యాంక్ ద్వారా తాకట్టు రహితమైన రుణం మంజూరు ,15000 టూల్ కిట్ కూడా ఏర్పాటు చేస్తారని చిరంజీవి తెలిపారు.



# నిజాయితీగా వ్యవహరించిన విద్యార్థులు



అగ్నిన్యూస్,గిద్దలూరు(నవంబర్7):పట్టణంలోని నారాయణ స్కూల్ విద్యార్థులు తమనిజాయితీని నిరూపించుకున్నారు. నారాయణ స్కూల్లో పదవ తరగతి చదువుతున్న రామ్ తేజు, వెంకట చరణ్ లు స్కూల్ నుండి ఇంటికి వెళుతుండగా దారిలో సెల్ ఫోన్ దొరికింది. దొరికిన సెల్ ఫోను నిజాయితీగా పోలీసులకు అప్ప చెప్పారువారిని పోలీసులు అభినందించారు సెల్ఫోన్ పోగొట్టుకున్న వాళ్లు పోలీస్ స్టేషన్ కువచ్చి, వివరాలు చూపి తీసుకుని వెళ్ళాలి అని పోలీసులు తెలిపారు.

# హైందవ శంఖారావానికి పల్లె పల్లె నుంచి కదలాలి





## - విశ్వహిందూ పరిషత్ జాతీయ నేత రాఘవులు

అగ్ని న్యూస్,మార్కాపురం (నవంబర్ 07): జనవరి 5వ తేదీన విజయవాడలో జరగనున్న హైందవ శంఖారావంను జయప్రదం చేసేందుకు పల్లె పల్లె నుంచి హిందువులు కదలి రావాలి అని విశ్వహిందూ పరిషత్ జాతీయ నాయకులు యక్కలి రాఘవులు పిలుపునిచ్చారు.పట్టణంలోని జవహర్ నగర్ లో గల వెంకచ్చమ్మ దేవస్థానం కళ్యాణ మండపంలో పట్టణంలోని హిందూ సంఘాల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా విశ్వహిందూ పరిషత్ అఖిల భారతీయ ప్రధాన కార్యదర్శి యక్కలి రాఘవులు, జిల్లా అధ్యక్షులు వీరరావు, అర్చక రోహిత ప్రముఖ శివ శంకర్, ఆర్ఎస్ఎస్ జిల్లా కార్యవాహ వెంకటేశ్వర రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా హైందవ శంఖారావం కరపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ హిందూ ధర్మ పరిరక్షణలో భాగంగా దేవాలయాలు, ధర్మంపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ చరిత్రలో నిలిచేలా జనవరి 5వ తేదీన విజయవాడ మహానగరంలో లక్షల మందితో హైందవ శంఖారావం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న హిందు బంధువులు ప్రతి ఒక్కరు కదిలి రావాలని పిలుపునిచ్చారు. 77 సంవత్సరాలు స్వాతంత్రాన్ని పొంది పూర్తి అయిన హిందువులకు మాత్రం తమ దేవాలయాలు తాము నిర్వహించుకుని స్వతంత్రత నేటికి రాలేదని మండిపడ్డారు. దేవాలయాల స్వయం ప్రతిపత్తి, ధార్మిక పరిషత్తు నిర్వహణ హాలో కీలకమైన అంశాలపై ఈ శంఖారావం నిర్వహించడంజరుగుతుందని కదం తొక్కి ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు గోపాలుని హరిహర రావు, హిందు సంస్థల ప్రతినిధులు పలువురు పాల్గొన్నారు.



# అసెంబ్లీ సమావేశాలకు వైసీపీ దూరం




(అగ్ని ప్రతినిధి, అమరావతి )ఈనెల 11 నుంచి ఏపీ అసెంబ్లీ సమావేశాలు జరుగనున్న విషయం తెలిసిందే. అయితే గురువారం మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్ తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఓ ప్రతినిధి అసెంబ్లీ సమావేశాల గురించి ప్రశ్నించగా.. అసెంబ్లీ సమావేశాలకు వైసీపీ దూరంగా ఉండాలని నిర్ణయించిందని తెలిపారు. మైక్ ఇవ్వని దానికి అసెంబ్లీ సమావేశాలకు హాజరై ఏమి చేయాలన్నారు. ప్రతీ మూడు రోజులకొకసారి మీడియా ద్వారా సీఎం చంద్రబాబును ప్రశ్నిస్తానని జగన్ ప్రకటించారు. అసెంబ్లీలో అధికార, ప్రతిపక్ష కూటమి ఉంటాయని..మేము కాకుండా ప్రతిపక్షం లేనప్పుడు మమ్మల్ని ప్రతిపక్షంగా గుర్తించాలని జగన్ కోరారు ప్రతిపక్షాన్ని గుర్తిస్తే ఎంత మంది ఎమ్మెల్యేలు ఉన్నా నాయకుడు ఉంటారు కదా అంటూ వ్యాఖ్యానించారు. 40 శాతం ఓట్లు వచ్చిన వారిని గుర్తించరా..? అంటూ ప్రశ్నించారు. ప్రతిపక్ష నాయకుడిగా గుర్తిస్తే.. సభలో మైకు ఇవ్వాలి.సభా పక్ష నాయకుడికి, ప్రతిపక్ష నాయకుడికి మైకు ఇస్తేనే ప్రజా సమస్యలు చెప్పే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. సమస్యలు చెప్పనీయకుండా ఉండటానికే ప్రతిపక్ష పార్టీని గుర్తించడం లేదని జగన్ ఆరోపించారు.

# అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి



అగ్ని న్యూస్, కంభం (నవంబర్ 07):కంభం మండలం పోరుమామిళ్ళ పల్లె గ్రామానికి చెందిన వీరయ్య (37) అనే వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మరణించారు. బేస్తవారిపేట మండలం చింతలపాలెం సమీపం లో వున్న చేతిరేలి కత్వ లో పడి మృతి చెందినట్లు గుర్తించారు.పూర్తి వివరాలు పోలీసు విచారణలో తెలియాల్సి వుంది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.






# హైందవ శంఖారావ సభకు ప్రతి హిందువు కదలి రావాలి

అగ్ని న్యూస్, సింగరాయకొండ (నవంబర్ 07): హిందూ సమాజ సంరక్షణ,హిందు దేవాలయాలు, ప్రార్థన మందిరాల స్వయం ప్రతి పత్తి సాధన కోసం 2025 సంవత్సరం జనవరి 5 వ తేదీన విజయవాడలో జరిగే హైందవ శంఖారావం  బహిరంగ సభకి హైందవ కుటుంబాలు తరలి రావాలని సన్నాహక సమావేశం పిలుపు ఇచ్చింది. గురువారం సింగరాయకొండ ప్రాంతం సమావేశం రైల్వే స్టేషన్ రోడ్డు లోని రామాలయం లో జరిగింది. ఈ సన్నాహక సమావేశానికి విశ్వహిందూ పరిషత్ జిల్లా నాయకులు జిల్లా సన్నాహక సమితి నాయకులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సన్నాహక సమితి ప్రతినిధులు విశ్వహిందూ పరిషత్ అనుబంధ సంస్థల ప్రముఖులు అభిమానుల ను ఉద్దేశించి మాట్లాడుతూ దేశం లో హిందూ సమాజం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి, హిందు సమాజ ఆకాంక్షలను సాధించుకునేందుకు ప్రతి హిందు కుటుంబం సంఘటితం కావాల్సిన తరుణం ఆసన్నమైందని సన్నాహక సమితి ప్రతినిధులు అవగాహన కల్పించారు.ప్రభుత్వాల ద్వారా రాజ్యాంగం లోని 12,25,26 అధికరణాల ప్రకారం రాజ్యాంగ ఉల్లంఘనే కాకుండా హిందు విశ్వాసాల పై జరుగుతున్న తీవ్రమైన దాడిని ప్రతి హిందువు ఖండించాలని  వారు కోరారు. హిందు దేవాలయాల లో హైందవేతరులను  దేవాదాయ ధర్మాదాయ శాఖ  సేవకులుగా నియమించి భక్తులు ఇచ్చే కైంకర్యాలను అధికారులు, ధార్మిక మండళ్ల ద్వారా దుర్వినియోగం అవుతూ  విశ్వాసాన్ని దెబ్బ తీస్తున్నారని దాని నుండి ఆలయాలు,ధార్మిక విశ్వాసాలు,పవిత్రత  లను కాపాడుకోవాల్సిన భాధ్యత ప్రతి హిందువు పై ఉందని సన్నాహక సమితి ప్రతినిధులు కోరారు. హిందు దేవాలయాలను ప్రభుత్వ నియంత్రణ నుండి విముక్తి చేసి స్వయం ప్రతి పత్తి కలిగిన ఉత్తమ ధార్మిక వ్యవస్థకు అప్పగించాలని సన్నాహక సమితి ప్రతినిధులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా సన్నాహక సమితి నిర్ణయించిన 10 హిందు ఆకాంక్షలను సాధించుకునేందుకు నాయకత్వం ఇచ్చిన కార్యక్రమం ప్రకారం హిందూ కుటుంబాల లో చైతన్యం కలిగించే కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగరాయకొండ ప్రాంతం సన్నాహక సమితి ప్రతినిధులు, ఈ పరిధిలోని 8 మండలాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైన జియో ట్యాగింగ్ ప్రక్రియ



(అగ్ని ప్రతినిధి, అమరావతి) ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం లోని ప్రతి కుటుంబం వివరాలు జియో ఆర్డినేట్ చేసి గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగుల మొబైల్ యాప్లో నమోదు (అప్లోడ్) చేసే ప్రక్రియ అన్ని జిల్లాల్లోనూ ప్రారంభమైంది.సచివాలయాల ఉద్యోగులు తమ పరిధిలోని ప్రతి కుటుంబానికి చెందిన ఇంటి ఫొటో తీసి యాప్లో అప్లోడ్ చేస్తున్నారు. వీటిని ధ్రువీకరించేలా కుటుంబ సభ్యుల్లో ఒకరితో ప్రత్యేక డివైజ్ ద్వారా వేలిముద్రలు తీసుకుంటున్నారు.




Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)